ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 102
పేజీలు : 3
బుధవారం, డిసెంబర్ 24, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



### రారండోయ్ గిరిజన

## మ్యూజియం చూద్దాం

**- పిల్లలకు రూ.5, పెద్దలకు రూ.10 మాత్రమే**

**టి మీడియా, డిసెంబర్ 23 , భద్రాద్రి కొత్తగూడెం** : భద్రాచలం రామయ్య దర్శనానికి వెళ్లే భక్తులకు ఇది శుభవార్త గానే చెప్పవచ్చు. రాములోరి దర్శనం అనంతరం ఎక్కడికి వెళ్లాలనుకునే వారు భద్రాద్రి కొత్తగూడెం అందాలను కనులారా చూడవచ్చు. శ్రీరాముడి గుడి పక్క నుంచే వెళ్లే గోదావరి, అటవీ ప్రాంతం, కొత్తగూడెంలోని సీతాదేవికి సంబంధించిన కొన్ని ద ృశ్యాలు, ఆ నేలపై రాముడు కొలువై ఉన్నాడనే చెప్పడానికి తగిన ఆధారాలు చూపే ప్రాంతాలు ఇక్కడ ఉన్నాయి. తరతరాలుగా వచ్చినవే కాకుండా ప్రక ృతి ప్రసాదించినవి, ఐటీడీఏ ఏర్పాటు చేసిన అదుతేాలను ఎన్నో చూడవచ్చు. ఆ తర్వాత తిరుగు ప్రయాణంలో భద్రాచలం రాములోరి దర్శనానికి వెళ్లి, ఆ దర్శనం పూర్తైన తర్వాత చూసిన ప్రదేశాలు, ఆడిన ఆటలతో ఎంతో ఎంజాయ్? చేశామని చెప్పుకోవచ్చు.

ఈ క్రమంలో భక్తులకు చూడచక్కని ప్రదేశంగా ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం గుర్తింపు పొందింది. వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇక్కడ ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదాన్ని ఆస్వాదించవచ్చు. అలాగే గంటల తరబడి వీక్షించినా తనివి తీరని గిరిజన సంప్రదాయ పరికరాలు, ఆవాసాలు కనువిందు చేస్తున్నాయి. వ్యవసాయమే జీవనాధారంగా చేసుకున్న అడవి బిడ్డల సంస్క ృతికి అద్దం పట్టే విధంగా ఈ మ్యూజియం సాక్షాత్కరిస్తుందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు వచ్చే యాత్రికులను ద ృష్టిలో ఉంచుకుని ప్రత్యేక విద్యుద్దీపాలను అధికారులు అలంకరిస్తున్నారు. చిన్నపాటి మరమ్మతులను పూర్తి చేస్తున్నారు. ఇక రారండోయ్? భద్రాద్రి రామయ్యను చూసి ఆ తర్వాత గిరిజన మ్యూజియానికి అంటూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ పర్యాటకులను ఆకట్టుకుంటున్నారు.

**1.20 లక్షల మంది సందర్శన**

గతంలో గిరిజన సాంస్క ృతిక పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీల సంప్రదాయాలను పరిరక్షించేవారు. నిధుల కొరతతో పాటు సరైన అధికారి అందుబాటులో లేకపోవటంతో ఈ విభాగం నామమాత్రంగా మారింది. శ్రీరామనవమికి ముందు మ్యూజియాన్ని వీక్షించేవారే కరవు అయ్యారు. ఒకానొక దశలో దీన్ని ఇక్కడి నుంచి భక్తులు పర్యటించే ప్రధాన రహదారి వైపుతరలించాలనిఅధికారులుఅనుకున్నారు.ఈ క్రమంలో ఐటీడీఏ పీఓ రాహుల్? చొరవ తీసుకుని రూ.50 లక్షలతో అదనపు సొబగులు తీర్చిదిద్దారు. అదే స్థాయిలో సైతం ప్రచారం కూడా కల్పించారు. ఏప్రిల్? 7న శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు గవర్నర్? జిష్ణు?దేవ్?వర్మ హాజరై ఈ మ్యూజియాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు 1.20 లక్షల మంది పర్యాటకులు మ్యూజియాన్ని సందర్శించారు. మరో రూ.కోటి మంజూరు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నిధులతో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించారు.

**గిరిజన సంస్కృతి చాటేలా ఏర్పాట్లు**

ఆదివాసీ సంప్రదాయ రుచులు ఇక్కడ ఎంతో ప్రత్యేకం. త్వరలో గిరిజన సంస్క ృతిని చాటే ఆడియో విజువల్?, ఆర్ట్స్? గ్యాలరీ, హస్తకళలు, వసతికి ఏసీ గదులు, గ్రంథాలయం, గిరిజన వేషధారణ గల మైనపు బొమ్మలు వంటివి అందుబాటులోకి వస్తున్నాయి. అలాగే గిరిజనులకు సంబంధించి ఇంకా కొన్ని ఏర్పాట్లను చేస్తున్నారు.

**అన్ని వయసుల వారు ఆడుకునేలా ఏర్పాట్లు**

5-15 ఏళ్ల చిన్నారులకు మ్యూజియం ప్రవేశ రుసుము

మిగతా 3లో





### గ్లోబల్‌గా ఎదగాలని

## సింగరేణి ప్రయత్నం అభినందనీయం

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**- సత్తుపల్లిలో సింగరేణి సత్తుపల్లి ఏరియా జీఎం కార్యాలయం ప్రారంభం**

**టీమీడియా, డిసెంబర్ 23 , సత్తుపల్లి**
సింగరేణి సంస్థ గ్లోబల్‌గా ఎదగాలని ప్రయత్నం చేయడం అభినందనీయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో నిర్మించిన సత్తుపల్లి ఏరియా జీఎం కార్యాలయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సింగరేణి సీఎండీ కృష్ణభాస్కర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. మైనింగ్‌లో సింగరేణికి ఉన్నంత అనుభవం ఏ ఇతర కంపెనీలకు ఉండదన్నారు. విద్యుత్ ఉత్పాదన రంగంలో సైతం సింగరేణి అడుగు పెట్టిందన్నారు. కాలానుగుణంగా మార్కెట్‌ను తట్టుకొనేందుకు సింగరేణి సంస్థ ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలన్నారు. ఇతర రాష్ట్రాల్లోని థర్మల్ పవర్ స్టేషన్లకు సింగరేణి నుంచి బొగ్గు పంపిణీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు ప్రభుత్వరంగ సంస్థలకు మాత్రమే బొగ్గు సరఫరా ఉండేదన్నారు. సింగరేణి ప్రయివేట్ పరం కావడంతో ఇతర కంపెనీలతో పోటీ పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మార్కెట్‌లో ఉన్న పోటీని తట్టుకోవాలంటే ఉత్పత్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాపర్, గోల్డ్ మైన్‌కు సంబంధించి కర్నాటక రాష్ట్రంలో సింగరేణి సంస్థ అడుగు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావులకు వేలంపాటలు నిర్వహిస్తే ఒక్క బొగ్గుబావి కూడా తెలంగాణ నుంచి బయటకు పోకుండా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. జైపూర్‌లో ఇప్పటికే సింగరేణి విద్యుత్ ఉత్పత్తి చేస్తోందన్నారు. గ్రీన్ ఎనర్జీలో కూడా సింగరేణి అడుగులు వేస్తోందన్నారు. బహుముఖంగా సింగరేణి విస్తరించేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. సామాజిక అంశాలను పరిశీలించి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. సింగరేణి సంస్థ మన అందరిదన్నారు. కంపెనీని లాభాల బాటలో నడిపించడానికి యాజమాన్యం కృషి చేయాలన్నారు. సింగరేణి సంస్థ ద్వారా పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సుమారుగా 85వేల మంది వరకు ఉపాధి పొందుతున్నారన్నారు. సభ ప్రారంభానికి ముందు సింగరేణి సంస్థ 135 వసంతాలు పూర్తి చేసుకొని 136వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా డిప్యూటీ సీఎం చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. అనంతరం జేవీఆర్ ఓసీని సందర్శించారు.

మిగతా 3లో

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్

**టీమీడియా, డిసెంబర్ 23 , ఖమ్మం** :దేశంలో సైబర్ క్రైమ్‌లు రోజు రోజుకూ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని సైబర్ నేరాలపై విస్త ృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్నెట్, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్ల ద్వారానే ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. ఆన్లైన్లో కష్టపడకుండా డబ్బులు రావాలి, తక్కువ టైంలో ధనవంతులం కావాలి అని ఆశపడేవారు సైబర్ క్రైమ్ కు గురవుతారన్నారు. శ్రమలేని డబ్బు సంపాదన ప్రమాదేనన్నారు. ఆన్లైన్లో అప్లికేషన్ ఫిల్ చేయడం, తెలియని మ్యాట్రిమోనీకి ఫోటోలుతో సహా పూర్తి వివరాలు ఇవ్వడం ద్వారా కూడా సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో ఆధార్ కార్డుతో తీసుకున్న నీ సిమ్ కార్డు పై వేరేవాళ్లు వాడి నేరం చేశారని ఆకేసు మీ మీద పడిందని భయపెట్టి ఒంటరిగా మాట్లాడాలని, డబ్బులు ఇస్తే క్రైమ్ జరగకుండా చూస్తానని



చేసేవి సైబర్ క్రైమ్ లే అన్నారు. ఇలా చదువుకున్న వారు, ఉద్యోగులు, వ్యాపారులు కూడా సైబర్ మోసాలకు గురవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.ఫేక్ లింకులు, ఫిషింగ్ మెసేజ్‌లు, లాటరీలు, ఉద్యోగాలు, బహుమతుల పేరిట ఆశ చూపిస్తూ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలను దొంగిలిస్తున్నారని ఏసిపి వివరించారు. అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, తెలియని యాప్లను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ముఖ్యంగా ఓటిపి, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని, తాము బ్యాంక్, పోలీస్ ల ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసే

మిగతా 3లో

## అత్యాచారం కేసులో నిందితుని అరెస్ట్

**టీ మీడియా ,డిసెంబర్ 23,ఇనుగుర్తి:**వివాహితపై అత్యాచారం కేసులో నిందతిని నిందితుని అరెస్టు చేసినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు. ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్సై గంగారపు కరుణాకర్ తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మండలంలోని చిన్ననాగారంలో మహిళపై అదే గ్రామంలోని రైస్ మిల్ లో పనిచేస్తున్న బీహార్ కు చెందిన కార్మికుడు అంకల్ మాంజి సోమవారం అత్యాచారం కు పాల్పడిన కేసులో నిందితుని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు.





## సమస్యల కోసం పోరాడాలి : సతీష్ గౌడ్

**టి మీడియ, డిసెంబర్ 23 ,ఇనుగుర్తి:**స్థానిక ఎన్నికలలో మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం నుంచి వార్డు సభ్యులుగా గెలుపొందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరిని బీసీ సంక్షేమ సంఘం, గౌడ యువ నాయకులు బొమ్మెర సతీష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన వార్డు సభ్యులు బైరు వెంకన్న గౌడ్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచి స్వర్గీయ బైరు బాలయ్య కుమారుడు బైరు వినయ్ గౌడ్ బిఆర్ఎస్ నుంచి విజయం సాధించిన నేపథ్యంలో వారిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలు,గౌడ హక్కులు,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వార్డు సభ్యులకు సూచించారు.

### చరణ్ సింగ్ కి ఘననివాళులు



**టి మీడియా,డిసెంబర్ 23,ఖమ్మం:**
రైతుల హక్కుల కోసం పోరాడిన మాజీ ప్రధాని చరణ్ సింగ్ కి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర లోక్ దళ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఉప్పునూతుల ముత్తయ్య , శ్రీకాంత్ శర్మ, తెలంగాణ కార్యదర్శి పాండవుల సుధాకర్ తదితరు లు ఉన్నారు.చరణ్ సింగ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అన్నారు.రైతులు సంక్షేమం కోసం కృషి చేయడం అంటే దేశానికి వెన్నెముక కు ఇబ్బంది లేకుండా చూడటం అవుతుంది అన్నారు.ఆ నాడే చరణ్ సింగ్ ని రైతు బాధవుడు గ ప్రతీ ఒక్కరూ పేర్కొనే వారు అన్నారు.అటువంటి మహనీయుడి భాట లో నడవడం నిజమైన నివాళి అవుతుంది అన్నారు.



## పీహెచ్‌సీల ఎదుట ఆశా కార్యకర్తల ధర్నా

**టి మీడియా,డిసెంబర్ 23, దమ్మపేట**
పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలని ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో పిహెచ్‌సి సెంటర్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని పట్వారిగూడెం ఆరోగ్య కేంద్రాలాల్లో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైద్యాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ యూనియన్ మండల నాయకురాలు శారద మాట్లాడుతూ ఆరోగ్యశాఖ అధికారులు లెప్రసీ సర్వే చేయమని ఆదేశిస్తున్నారని, కానీ అదనపు పనికి అదనపు వేతనం అడిగితే మాత్రం డబ్బులు లేవని అంటున్నారని ఆరోపించారు. అదనపు డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశాలను మోసం చేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శ్రీలత, పద్మ, రజిని, కుమారి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలి

**రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం అధ్యక్షులు దర్ర దామోదర్**

**టి మీడియా, డిసెంబర్ 23 , పినపాక**
మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం, వెంకట్రావ్ పేట గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు నాగకుమారి, సింధూజకి మంగళవారం వాడ బలిజ సంఘం ఆధ్వర్యంలో చిరు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్, ఉపాధ్యక్షులు గగ్గురి రమణయ్య హాజరై ఎన్నికైన సర్పంచులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె నరేష్, పినపాక మండల అధ్యక్షులు గగ్గురు ఖాదర్ బాబు, గ్రామ కుల పెద్దలు తోట నరసింహ, తోట రాంబాబు, వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, ములుగు జిల్లా ఇన్‌చార్జి ఆదినారాయణ పాల్గొన్నారు.



## జీపీ వర్కర్ పై దాడి

**చర్యలు తీసుకోవాలి : సీఐటీయు**

**టీ మీడియా, డిసెంబర్ 23, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీలో విధులలో ఉండగా వర్కర్ బచ్చల దశరథ పై మంగళవారం దాడి జరిగింది. సీతారాంపురం గ్రామపంచాయతీలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తికి బచ్చల దశరథ ఓటు వేయలేదని, గ్రామంలో ఎవ్వరిని ఓటు వేయకుండా చేశారని ఆరోపిస్తూ దశరథ పై దాడి చేశారు. దీనిని నిరసిస్తూ గ్రామపంచాయతీ వర్కర్లు సీఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం కారేపల్లి ఎస్సై బ్కెరు గోపి, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్‌లకు వినతిపత్రం అందజేశారు. విధులలో ఉన్న జీపీ వర్కర్‌పై దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, పంచాయతీ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.హుస్సెన్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నికల విధులలో పని చేశారన్నారు.41 గ్రామపంచాయతీలలో 132 మంది వర్కర్లు పని చేయగా కేవలం 40 మందికి మాత్రమే ఎన్నికల రెమ్యూనరేషన్ ఇచ్చారన్నారు. ఎన్నికల పైకాన్ని మండలంలో 132 మంది గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, కొమరయ్య, యూనియన్ కోశాధికారి శ్రీను, పాలిక తిరపయ్య, ఉపేందర్, మోతిలాల్, మోహన్, దశరథ కుమార్,హేమ్‌చంద్, సుక్యా, బి.రమేష్ ,మంగీలాల్,గౌతం తదితరులు పాల్గొన్నారు.



### వాగ్దేవిలో ఘనంగా రైతు దినోత్సవం..

**టీ మీడియా , డిసెంబర్ 23, ఇనుగుర్తి:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్లో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందరరేగా బాల బాలికల రైతు వేషధారణ అలరించింది.స్కూల్ కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య యాదవ్ స్టూడెంట్స్ కు రైతుల గొప్పదనం దేశానికి అందించే సేవలపై అవగాహన కల్పిస్తూ వివరించారు.కర్షకులు దేశానికి వెన్నెముక అన్నారు.వారితోనే ప్రజలకు భోజనం లభిస్తుందని చెప్పారు.పెరిగి పెద్దవారై న తర్వాత ఏ స్థాయిలో ఉన్నప్పటికీ రైతు అనుకూల నిర?యాలు తీసుకోవాలని బాల బాలికలకు సూచించారు. కార్యక్రమంలో శిరీష అప్సర,నవ్య,షహీన్,రజిని, సులోచన తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### బట్ట అంజన బాబుకి సన్మానం

**టి మీడియా, డిసెంబర్ 23 ,మధిర:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో మధిర మండలం ఖమ్మంపాడు సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిచిన నా చిన్ననాటి మిత్రుడు దెందుకూరు హై స్కూల్ నందు నాతోపాటు విద్యను అభ్యసించిన విద్యావేత్త, శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ అధినేత శ్రీ బట్ట అంజన బాబు గారు సోమవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించిన సందరరేగా ఈరోజు వారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, మధిర వాసవి టెంపుల్ ప్రధాన కార్యదర్శి కుంచం కృషా?రావు మరియు మధిర మండల ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కాజా చక్రధరరావు ఈ సందరరేగా కుంచం కృషా?రావు మాట్లాడుతూ అంజన బాబు గారు ప్రజా సేవలో నిమగ్నమై ఖమ్మంపాడు గ్రామపంచాయతీని అభివృద్ధి పదంలో నడిపించి ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది ప్రజల యొక్క ఆశీస్సులు, మన్ననలను అందుకొని భవిష్యత్ రాజకీయాల్లో ఇంకా ఎన్నో ఉన్నతమైన



## ఆహ్లాదకరంగా కిన్నెరసాని పర్యాటక ప్రదేశం

● **కలెక్టర్ జితేష్ వి.పాటిల్** ● **కిన్నెరసానిలో వాకింగ్**

**టీ మీడియా, డిసెంబర్ 23, ఆళ్ళపల్లి :**



ఆళ్ళపల్లి మండలం రాయిపాడు గ్రామ సమీపంలో కిన్నెరసాని నది పరివాహక ప్రాంతం పర్యాటక ప్రాంతంగా ఎంతో ఆహ్లాదకరంగా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అభిప్రాయపడ్డారు. మంగళవారం కలెక్టర్ "ఏరు-2025 ఫెస్టివల్" లో భాగంగా మండల పరిధిలోని ముత్తపురం గ్రామం నుండి రాయిపాడు గ్రామం వరకు కిన్నెరసాని వాగు లో రివర్ వాక్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా కిన్నెరసాని నీటి పక్కనే కలెక్టర్ నడుస్తూ వాకింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాటు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ సైతం స్వయంగా పాల్గొని ప్రకృతి అందాలని ఆ సెలయేరు ప్రవాహాన్ని నీటిలో ఇసుకలో నడవడాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ యం.పరంధామ రెడ్డి, స్థానిక ఎంపీడీవో డి.శ్రీను, తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంఈఓలు కొమరం శాంతారావు, పి.కృష్ణయ్య, రాయిపాడు గ్రామ సర్పంచ్ చిన్న పాపయ్య, పంచాయతీ సెక్రెటరీ వరుణ్, టీఎన్జీవో ఉద్యోగ సంఘాల నాయకులు భార్గవ్ చైతన్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహిధర్, నాగేంద్ర, ఆర్చరీ కోచ్ కల్యాణ్, సైకిలింగ్ నాగేశ్వరరావు, ఉదయ్ కుమార్, తైక్వాండో రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



### పేదల ఉపాధీ దూరం చేస్తున్న మోడీ ప్రభుత్వం

**వీబీజీ రాంజీ బిల్లుపై నిరసన**

**టీ మీడియా, డిసెంబర్ 23, సింగరేణి (కారేపల్లి):**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలకు ఉపాధీ దూరం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చటాన్ని నిరసిస్తూ మంగళవారం మాణిక్యారంలో ఉపాధి హామీ కూలీలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వ్యకాస నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్లో విపక్షాల నిరసనల మధ్యలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వీబీ జిరామ్ జి బిల్లు గా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదించడం పని పొందే రాజ్యాంగ హక్కును హరించడమే అవుతుందన్నారు. పేదలను ద ృష్టిలో ఉంచుకొని 2005 వామపక్షాల మద్దతుతో యూపీఏ 1 ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకవచ్చిందన్నారు. ప్రస్తుత ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని మోపటంతో పాటు ప్రజలకు పని గ్యారెంటీ ఊసు లేకుండా బిల్లును కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు రావడం ఆందోళనకరమన్నారు. కూలీలు పనిచేసే హక్కును హరించే ఉపాధి చట్టా సవరణను నిలుపుదల చేయాలని, ఉపాధి హామీ గ్యారెంటీ చట్టం యధా తథంగా కొనసాగించాలని వ్యకాస రాష్ట్ర వ్యాప్తంగా అందోళనకు పిలుపునిచ్చిందన్నారు. ఈ ఆందోళన పోరాటాలలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు ఉపేందర్, రవి, నాగేశ్వరరావు ,వీరబాబు, సైదులు, లక్ష్మీ, ఉమావతి, సరస్వతి, పుల్లమ్మ, సుగుణమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా జక్కంపూడి



**టి మీడియా,డిసెంబర్ 23,ఖమ్మం రూరల్:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శిగా ఖమ్మం రూరల్ నవ తెలంగాణ రిపోర్టర్ జక్కంపూడి క ృష్ణ? ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ నాల్గవ జిల్లా మహాసభలో జక్కంపూడి కృష్ణ?ను ఎన్నుకున్నారు.కృష్ణ? గతంలో టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.నాలుగో మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా క ృష్ణను పలువురు పాత్రికేయ మిత్రులు,ప్రజాప్రతినిధులు,అధికారులు,అభ్యుదయ వాదులు అభినందించారు.

## రారండోయ్ గిరిజన

రూ.5, పెద్దలకు రూ.10.

ఇక్కడ బోట్? షికార్?, రిమోట్? బ్యాటరీ కార్? డ్రైవింగ్ వంటివి చిన్నారులకు సంతోషం కలిగిస్తున్నాయి.

విలువిద్యల్లో భాగంగా బాణాలను వదిలే క్రీడ, గిరిజన ఆచార ప్రతిమల వద్ద ఫొటోలు దిగటం, బాక్స్? క్రికెట్?, బీచ్? వాలీబాల్? వంటి ఆటల్లో పాల్గొనవచ్చు. ఈ ఆటల్లో పాల్గొనడానికి అన్ని వయస్సుల వారికి ఏర్పాట్లు చేశారు.

వీటికి తగిన రుసుము సైతం పాల్గొనేవారే చెల్లించాలి.ఇలాంటి రుసుముల ద్వారా ఇప్పటివరకు రూ.14 లక్షలు సమకూరినట్లు మ్యూజియం ఇన్?ఛార్జి ప్రభాకర్? తెలిపారు.

### గ్లోబల్‌గా ఎదగాలని

ఆ తరువాత సుమారు 2గంటల పాటు సింగరేణి అధికారులతో విస్తృతంగా సమీక్ష జరిపారు. కిష్టారం గ్రామంలో సిలో బంకరు కారణంగా పలు కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ డిప్యూటీ సీఎం భట్టిని కోరారు. కార్యక్రమంలో సీపీ సునీల్‌దత్, డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రం సింగ్, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, గిడ్డంగుల ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్, పీవోలు ఎన్వీఆర్ ప్రహ్లద్, ఏఎంసీ ఛైర్మెన్ దోమ ఆనంద్‌బాబు, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నకేశవరావు, కమల్‌పాషా పాల్గొన్నారు.

### సైబర్ నేరాల పట్ల

వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవడమే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి ప్రధాన ఆయుధమని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉందని వివరించారు. ఫిర్యాదు చేయడంలో ఆలస్యం జరిగితే డబ్బు లేదా డేటాను తిరిగి పొందడం కష్టమవుతుందని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ తరపున పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మీడియా కూడా ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలని ఏసిపి కోరారు. సైబర్ నేరాలపై సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ వ్యక్తులను ఏర్పాటు చేశామని, 7 లక్షల లోపు సైబర్ క్రైమ్ అయితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, ఏడు లక్షలు దాటి సైబర్ క్రైమ్ జరిగితే సైబర్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫేక్ కాల్స్ వస్తే భయపడకుండా, అనవసర కాల్స్ కి స్పందించకుండా ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర?యం తీసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామా పురుషోత్తం అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యు జె (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాం నారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపా రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్, సీనియర్ నాయకులు తాళ్లూరి మురళి, ఏలూరి వేణు, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ

**టీమీడియా, డిసెంబర్ 23 , మణుగూరు:**



మున్సిపాలిటీ పరిధిలోని మటన్ మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు కు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణాభివృద్ధి దిశగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఆర్‌బ్ల్యూఎస్ ఏఈ అరుంధతి, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, 14 టైర్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

# సేంద్రియ సాగు శ్రేయస్కరం

## ఆర్గానిక్ రైతు వెంకన్న పటేల్

**టి మీడియా ,డిసెంబర్ 23, ఇనుగుర్తి:**రైతు దినోత్సవం డిసెంబర్ 23 పురస్కరించుకొని (భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి రోజు) గోఆధారిత( సేంద్రియ) వ్యవసాయ సాగు అభిలాషి ఆర్గానిక్ జిల్లా ఆదర్శ రైతు పెండెం వెంకన్న మంగళవారం సేంద్రియ పద్ధతిలో వేసంగి వరి సాగు కోసం నవారా, మైసూర్ మల్లిక రకాలను కూలీలతో కలిసి నాటు వేస్తున్న క్రమంలో తన అనుభవాలను వివరించారు.మాఅమ్మా నాన్నలు రామలచ్చమ్మ,పాపయ్య నల్గొండ జిల్లా నుంచి నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా నేటి ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి ఐదుగురి సంతానంతో కట్టుబట్టలు ఒక ఆవుతో కలిసి వచ్చారు. కొన్ని రోజులకు ఇంకా ఒకటి రెండు ఆవులు గేదలు తీసుకొని వాటితో ఇంటిల్లిపాదిని పోషిస్తూ 20 ఎకరాల భూమిని సంపాదించారు. అందులో ఒక మామిడి చెట్టు నాటడంతో అది సంవత్సరానికి 5 వేల ఆదాయాన్నిచ్చింది.

**సాగు యోగ్యం కాని భూముల్లో తోటలు పెట్టండి**

మామిడి చెట్టు ఆదాయం స్వయంగా చూశాను. అందుకే రాళ్లు రప్పలతో ఉన్న నా భూమి కౌలు ఇస్తే ఎకరాకి రూ.5000 కూడా రావు. దీంతో సంబంధిత భూమిలో 300 కేసరి రకం మామిడి మొక్కలను నాటాను.సంవత్సరానికి రూ.7 లక్షల విలువైన పంట వస్తోంది. సాగు భూముల్లో సైతం పత్తి,మిర్చి వంటి పంటలతో పెట్టుబడి తో పాటు కూలీల సమస్య అధికంగా ఉంటుంది రైతులు మామిడి, తదితర తోటల పెంపకం దిశగా ఆలోచించాలని ఆర్గానిక్ రైతు పెండెం వెంకన్న సూచిస్తున్నారు.

**ఆరోగ్యం పై వివరిస్తూ**



మన ఆరోగ్యం ఒకసారి పోతే తిరిగి పొందడం చాలా కష్టం.భూమి ఉన్న ప్రతి రైతు తన కుటుంబ ఆరోగ్యం కోసం తమకున్న భూమిలో కొంత గోఆధారిత వ్యవసాయం మొదలుపెట్టి నవ ఆరోగ్య భారత సమాజాన్నీ నిర్మిస్తూ, భూమాత ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందామని సూచించారు.

# పోలోసాఫ్ట్ టెక్ కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**టీమీడియా, డిసెంబర్ 23 , ఖమ్మం :** ప్రముఖ టెలికామ్, ఐ.టి., ఐ.టి.ఈ.యస్., రంగ సంస్థ పోలో సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకు తమ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల క ృష్ణ? తెలిపారు. మంగళవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క ృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందని, ఐ.టి. రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని అభిప్రాయ పడ్డారు. ఎంపికైన విద్యార్థులు నిరంతరం నైపుణ్యాభివ ృద్ధి చెందాలని సూచించారు.జియో స్పెషియల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జి.ఐ.యస్), టెలికామ్ రంగం కేంద్రంగా నిర్వహించబడుతున్న పోలో సాఫ్ట్ టెక్ కు ఏటి %డ% టి, టెలినార్, నాస్ కామ్ వంటి ప్రముఖ కంపెనీలు క్లయింట్స్ గా కలిగి ఉందని, అటువంటి కంపెనీలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం తమకు గర్వకారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. జి.ఐ.యస్. ఇంజనీర్, టెలికామ్ ఇంజనీర్ ఉద్యోగాలకు గాను నిర్వహించిన





వివిధ దశల ఎంపికలలో 178 మంది పాల్గొనగా చివరిగా 30 మంది ఎంపికైనట్లు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శిక్షణ అనంతరం 2.2 లక్షల వార్షిక ఆదాయంగా లభిస్తుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో కేవలం తమ కళాశాల విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయడం అటానమస్ గా తమకు తగిన గుర్తింపును తెచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన పోలో సాఫ్ట్ టెక్ హెచ్. ఆర్. రాజేష్, ప్రాజెక్ట్ మేనేజర్ గంగాధర్ తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఓ. యస్. సవిత, కోఆర్డినేటర్ డా.ఎ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థులకు సత్కారం, తల్లిదండ్రులకు సన్మానం

**టీమీడియా, డిసెంబర్ 23 , ఖమ్మం**

2024–25 విద్యా సంవత్సరంలో త్రివేణి పాఠశాల నుండి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మంగళవారం ఖమ్మంలోని పాఠశాలలో త్రివేణి యాజమాన్యం సత్కరించారు. త్రివేణి పాఠశాలలోని సత్తుపల్లి ఖమ్మం బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఈ సత్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కేవలం చదువులోనే కాదు సద్గుణాలలోనూ అందరికంటే ముందుంటారని, నిత్యం తమ నైపుణ్యాలను పెంచుకోవడం కోసం ప్రయత్నం చేయడానికి త్రివేణి ఎల్లప్పుడూ అనుకూలమైన అవకాశాలను కలిగిస్తుందని అన్నారు. సన్మాన గ్రహీతలైన విద్యార్థుల తల్లిదండ్రులు త్రివేణి పాఠశాల తమకు ఒక మైలురాయి వంటిదని త్రివేణి పాఠశాలలో చదివించడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి, ప్రతి విద్యార్థి తనను తాను ఎల్లప్పుడూ తీర్చిదిద్దుకుంటూ ఇంట్రా మోటివేటర్గా ఎదగాలని అన్నారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ కార్పొరేట్ ట్రైనర్ డాక్టర్ వంగిపురపు శ్రీనాథ చార్యులు చేత 2025- 26



విద్యా సంవత్సరంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ నిర్వహించారు. మనిషికి లేదా విద్యార్థికి తన మీద నమ్మకం ఉండాలని, ఆత్మవిశ్వాసంతో పని చేస్తే విజయాన్ని సాధించవచ్చని, నమ్మకూడని విషయాల పట్ల లేదా అనవసరమైన విషయాల పట్ల విద్యార్థులు నమ్మకాన్ని కలిగి ఉంటే జీవితంలో ఏమి సాధించలేరని, విద్యార్థులు ఎల్లప్పుడు తమను తాము ఉద్ధరించుకోవడం కోసం తమలో ఉన్న నైపుణ్యాలను శక్తిని గుర్తించుకుంటూ వాటిని అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఏసి నటరాజ్, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ఖమ్మం త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, సత్తుపల్లి త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ సరిత ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.